# నేడు విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చు

**అద్దంకి ,జులై 26, ప్రభాతవార్త**

అద్దంకి డివిజన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులు ఆదివారం 27వ తేది కూడా విద్యుత్ రెవెన్యూ కార్యాలయంలో విద్యుత్ బిల్లులు చెల్లించుటకు విద్యుత్ రెవిన్యూ కార్యాలయము నందు బి కౌంటరు తెరచియుంటుదని ఈఈ నల్లూరి మస్తాన్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యుత్ వినియోగదారులు సద్వినియోగ పరుచుకుని తమ తమ విద్యుత్ బిల్లులను చెల్లించవలసినదిగా అద్దంకి డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఈఈ నల్లూరి మస్తాన్‌రావు తెలియ జేసినారు.అద్దంకి, మార్టూరు రెవెన్యూ కార్యాలయంలో విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చు.

# మారెడ్డి అంజిరెడ్డికి భద్రారెడ్డి నివాళి

**అద్దంకి , జులై 26, ప్రభాతవార్త**



మండలంలోని మణికేశ్వరం గ్రామానికి చెందిన మారెడ్డి అంజిరెడ్డి ఈనెల 8వ తేదిన మృతిచెందారు. శనివారం ఆయన దశదిన కార్యక్రమంమణికేశ్వర గ్రామంలో జరిగింది. ఈ కార్యక్రమానికి వైసిపి నాయకులు,ఎఎంసి మాజీ చైర్మన్ వైవి భద్రారెడ్డి హాజరై అంజిరెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన వెంట సోమా శ్రీనివాసరెడ్డితోపాటు పలువురు గ్రామ నాయకులు వున్నారు.

# అనిల్‌కు హనిమిరెడ్డి సోదరులు నివాళి

**అద్దంకి , జులై 26, ప్రభాతవార్త**



మండలంలోని, విప్పర్లవారిపాలెం గ్రామానికి చెందిన వైఎస్ఆర్సీపీ కార్యకర్త బూరగ అనిల్ శనివారం మృతిచెందారు. ఆయన భౌతిక కాయానికి అద్దంకి నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ ఇంచార్జ్ పానెం చిన్న హనిమి రెడ్డి సోదరులు, వైఎస్ఆర్సీపీ నాయకులు నరసింహారెడ్డి, శ్రీనివాస రెడ్డి.నివాళులర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వీరి వెంట అద్దంకి,కొరిశపాడు మండల పార్టీ కన్వీనర్ లు,అద్దంకి మండల జెసిఎస్ ఇంచార్జ్,స్థానిక నాయకులు ఉన్నారు.

## పుట్టంరాజు దంపతుల సేవా దృక్పథానికి అభినందనలు

**అద్దంకి , జులై 26 ,ప్రభాతవార్త**



అద్దంకివాసి,విశ్రాంత ప్రధానోపాధ్యాయులు పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి, సతీమణి శైలజ పుట్టినరోజు సందర్భాన్ని పురస్కరించుకొని, సింగరకొండలోని బ్రహ్మణ నిత్య అన్నదాన సత్రానికివారు రూ.5,500 విరాళంగా శనివారం అందజేశారు.ఈ సందర్భంగా అన్నదాన సత్ర పాలకమండలి వీరి దంపతులకు ఆత్మీయతతో కూడిన ఈ సత్కారాంచేశారు.ఆదిపూడి మోహన రావు (అధ్యక్షుడు), ధేనువకొండ సుబ్బారావు (కోశాధికారి), పుట్టంరాజు రామకృష్ణ,గాదె సత్యనారాయణ తదితరులు పుట్టంరాజు దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు, విరాళం అందజేయడం పట్ల వారి సేవా దృక్పథానికి నిదర్శనంగా నిలిచింది, అని హర్షం వ్యక్తం చేశారు.సింగరకొండ ప్రాచీన ఆంజనేయక్షేత్రంగా ప్రసిద్ది చెందింది. ఇక్కడ స్థాపించబడిన సింగరకొండ నిత్య అన్నదాన బ్రాహ్మణ సత్రం ద్వారా యాత్రికులకు నిత్యం అన్నదానం నిర్వహించబడుతోంది.ముఖ్యంగా బ్రాహ్మణ యాత్రికుల పట్ల సేవాభావంతో పనిచేస్తున్న ఈ సంస్థ, వివాహాది శుభకార్యక్రమాలు నిర్వహించుకొనుటకు కూడా సదుపాయాలను కల్పిస్తున్నదని అధ్యక్షులు ఆదిపూడి మోహనరావు తెలిపారు.

## గర్భిణీ స్త్రీలకు రోటరీ ద్వారా పౌష్టిక ఆహారం పంపిణీ

**అద్దంకి , జులై 26 ప్రభాతవార్త**



అద్దంకి పట్టణంలోని గాజులపాలెం హెల్త్ సెంటర్‌లో రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ ఆధ్వర్యంలో, రోటరీ డిస్ట్రిక్ట్ క్యాబినెట్ సభ్యుడు చిన్ని మురళీకృష్ణ ఆర్థిక సౌజన్యంతో గాజులపాలెం ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో మెటర్నల్ అండ్ చైల్డ్ హెల్త్ ప్రోగ్రాం అవేర్నెస్ కార్యక్రమం క్రింద గర్భిణి స్త్రీలకి పౌష్టికాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సెంటర్ డాక్టర్ గొట్టిపాటి జయసింహ, పిహెచ్‌సి జిల్లా కో లొకేటెడ్ అధికారి మనోజ్ కుమార్, సి డి పి ఓ, కృష్ణకుమారి, రోటరీ అధ్యక్షులు బాచిన శివధర పూర్ణచంద్రరావు, సెక్రటరీ అళహరి హరిప్రసాద్, ట్రెజరర్ చామర్తి గురుశేఖర్, మెటర్నల్ హెల్త్ చైల్డ్ డైరెక్టర్ నర్రా శ్రీలక్ష్మి ్మ కొల్లా భువనేశ్వరి, మాజీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య, డాక్టర్ ఉబ్బా దేవపాలన,మలాది శ్రీనివాసరావు, అన్నంగి సుబ్బారావు,గూడాలక్ష్మారెడ్డి,పవన్‌కుమార్, అంజాద్ భాషా, వైద్య సిబ్బంది,ఆశా వర్కర్స్,ఎఎన్ఎంలు, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 90 మంది గర్భిణీ స్త్రీలకు,బాలింతలకు పౌష్టికాహార ప్యాకెట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు అలాగే బిడ్డ పుట్టేటప్పుడు పుట్టిన తర్వాత తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఎలాంటి నీరు, ఆహారం తీసుకోవాలి ఎలాంటి మందులు వాడాలి,ఏమి జాగ్రత్తలు పాటించాలి అన్ని విషయం మీద అవగాహన కల్పించడం జరిగింది. కార్యక్రమం అనంతరం దాత చిన్ని మురళీకృష్ణ, వసంత లక్ష్మి ్మదంపతులను, సీడీపీఒ కృష్ణకుమారి, రోటరీ వారు సన్మానించారు.

## స్కూల్‌కు కంప్యూటర్ బహుకరించిన వీరనారాయణ




**మార్టూరు, జులై 26, ప్రభాతవార్త**

చిమ్మిరిబండ గ్రామంలోని శ్రీవందనం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు రోటరీ క్లబ్ ఆఫ్ మార్టూరు వారి ఆధ్వర్యంలో అజిత్ కుమార్ చారిటబుల్ ట్రస్టుచైర్మన్ వీర నారాయణ ఆర్థిక సహకారంతో స్కూల్‌కి అవసరమైన రూ.30వేలు విలువ కలిగినటువంటి కంప్యూటర్‌ను ఇవ్వడం జరిగింది. 2013లో అజిల్ కుమార్ చారిటబుల్ ట్రస్టును స్థాపించి పంగులూరు మండలం, అద్దంకి మండలం, మార్టూరు మండలం విద్యార్థులకు కావాల్సినటువంటి నోట్ బుక్స్, స్కూల్‌కి అవసరమైన కంప్యూటర్స్, ఇతర అవసరమైన సదుపాయాల్ని అజిత్ కుమార్ చారిటబుల్ ట్రస్టు చందలూరు వారు సమకూరుస్తూ నేటి బాలలే రేపటి పౌరులుగా భవిష్యత్తు భారతం కోసం అహర్నిశలు పని చేస్తూ ఉన్నటువంటి వీర నారాయణకి రోటరీ క్లబ్ ఆఫ్ మార్టూరు వారు, స్కూల్ ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు ధన్యవాదాలు తెలియజేస్తూ వారి యొక్క సేవలను ఇంకా ముందు కాలంలో కూడా కొనసాగించే విధంగా వారికి భగవంతుడు ఆయురారోగ్యాలను ఇవ్వాలని భగవంతుని వేడుకుంటూ రోటరీక్లబ్ అధ్యక్షులు మాదాలసాంబశివరావు,కోశాధికారి,జి.రవికుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.నాగేశ్వరరావు,ఉపాధ్యాయునీ,ఉపాధ్యాయులు వీర నారాయణని సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షులు తాళ్లూరి సాంబశివరావు, రోటరీ సభ్యులు శ్రీనివాసరావు, అంకయ్య పాల్గొన్నారు.

# నేడు చందలూరులో మంత్రి పర్యటన

**జె.పంగులూరు , జులై 26 ,ప్రభాతవార్త**



రాష్ట్ర విద్యుత్ శాఖమంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదివారం మండలంలోని చందలూరు గ్రామంలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ఉదయం 8 గంటలకు సుపరిపాలన తొలి అడుగు, ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో మంత్రి పాల్గొంటారు. అనంతరం 9 గంటలకు స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహాన్ని మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆవిష్కరిస్తారని ఆయన కార్యాలయం విడదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పౌష్టికాహారం అందజేత

**మార్టూరు, జులై 26, ప్రభాతవార్త**



మార్టూరు గ్రామంలోని ఆర్‌జేఎస్‌ట (జనార్ధన్) కాలనీ నందు ఎంపీపీ స్కూల్ ఆవరణలో ఈ కాలనీ, చుట్టు పక్కల పరిసర ప్రాంత మహిళలు ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు, చిన్న పిల్లల తల్లులకు పౌష్టికాహారం ఎలా వాడాలి ఈ టైంలో ఎలా జాగ్రత్తలు తీసుకోవాలి అని అంగన్‌వాడీ టీచర్ అయినటువంటి జ్యోతి ద్వారా చెప్పించి ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ రోజు రోటరీ డిజిట్నేటెడ్డే సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న 48 మంది స్త్రీలు ప్రతి ఒక్కరికి పౌష్టికాహారంగా కోడిగుడ్లు, బ్రెడ్లు, అరటి పండ్లు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలోముఖ్య అతిధిగా రోటరీ అధ్యక్షులు మాదాల సాంబశివరావు, కోశాధికారి గోనుగుంట్ల రవికుమార్, మాజీ అధ్యక్షులు తాళ్లూరి సాంబశివరావు, షేక్ ఖాజా హుస్సేన్, కొర్రపాటి కాజారావు, రోటరీ సభ్యులు అంకయ్య, శ్రీనివాసరావు, రెహమాన్‌లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసినందుకు రోటరీ క్లబ్ తరుపున ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.

## ఎస్ఎల్‌గుడిపాడు పాఠశాలకు మైక్ బహుకరణ

**బల్లికురవ, జులై 26, ప్రభాతవార్త**



మండలంలోని ఎస్ఎల్‌గుడిపాడు ప్రాథమిక పాఠశాలకు పుట్టంరాజుట్రస్టు సేవా కార్యక్రమాలలో భాగంగా శనివారం రూ.7వేలు విలువ చేసే మైక్ సెట్‌నుబహుకరించారు. విశ్రాంత ప్రధానోపాధ్యాయు లు పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి శైలజ జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం సేవా కార్యక్రమాలు నిర్వహించటం ఆనవాయితీ. ఈ సందర్భంగా చిన్నారులందరికి మిఠాయిలు పంచారు. ఈ సందర్భంలో పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు గ్రామీణ విద్యార్థుల అభివృద్ధికి మార్గదర్శకాలు వసతులు మెరుగైతే ఉపాధ్యాయులు అంకితభావంతో విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారిస్తే, గ్రామీణ ప్రాంత ప్రభుత్వ పాఠశాలల ప్రగతికి కార్పొరేట్ పాఠశాలలు ఎందుకు సరికాదన్నారు. ఉత్తమ ఫలితాలు అందిస్తాయన్నారు. మా ట్రస్టు తరుపున ప్రతి సంవత్సరం ఈ పాఠశాలకు ఏదో ఒక రూపంలో ఉపయోగపడే విధంగా సహాయం చేస్తూనే ఉంటాము. చిన్నారుల విద్యాభివృద్దే మా సంతృప్తి అని అన్నారు. ప్రధానోపాధ్యాయులు పార్థసారధి మాట్లాడుతూ ఇలాంటి మైక్‌సెట్ లాంటి పరికరాలు పిల్లల ప్రతిభా ప్రదర్శనలకు వేదికగా నిలుస్తాయి. పాఠశాల కార్యక్రమాల్లో అవి అవసరమైన పరికరాలు శైలజ పుట్టిన రోజును పిల్లల మధ్య జరుపుకోవడం స్ఫూర్తిదాయకమైన ఉదాహరణ. ఈ మార్గదర్శక సేవా భావం మా అందరికి స్ఫూర్తిదాయకం అని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు రాజశేఖర్, లావణ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

# శిక్షణ పూర్తయిన తరువాత కుట్టు మిషన్లు

## - బీసీ వెల్ఫేర్ ఈడీ వెంకటేశ్వర్లు

**మద్దిపాడు, జులై 26, ప్రభాతవార్త**



టైలరింగ్ శిక్షణ పూర్తి చేసుకున్న వారికి పరీక్ష నిర్వహించి వారికి సర్టిఫికేట్, కుట్టు మిషన్లు అందిస్తామని బీసీ వెల్ఫేర్ ఈడీ టి.వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం ఆయన మండల కేంద్రం మద్దిపాడు సచివాలయం వద్ద ఏర్పాటు చేసి ఉన్న టైలరింగ్ శిక్షణా కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టైలరింగ్ శిక్షణ కాలంలో 75 శాతం హాజరు కలిగి ఉండాలని ఆయన పేర్కొన్నారు. ఆగష్టు నెల 14వ తేదీన శిక్షణ పొందిన వారికి పరీక్ష నిర్వహించనున్నట్లు ఆగష్టు 15వ తేదీన కుట్టు మిషన్లు, సర్టిఫికేట్ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఈ క్రమంలో శిక్షణ పొందిన వారు సొంతంగా ఉపాధి పొంది వారి జీవితాలలో వెలుగులు నింపుకోవడానికి ప్రభుత్వం కుట్టు మిషన్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. శిక్షణ అందరూ సక్రమంగా తీసుకుంటున్నారా అన్న విషయాన్ని ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట శిక్షకులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న ఏటీఎం కార్డులు అప్పగింత

**బల్లికురవ, జులై 26, ప్రభాతవార్త**



పల్నాడు జిల్లా పిట్టంబండ గ్రామానికి చెందిన బాలాజీ సింగ్ రాజపుత్ వృత్తి రీత్యా డిజిటల్ పేమెంట్ స్కానర్ల వ్యాపారం చేస్తూ బాపట్ల, గుంటూరు, పల్నాడు జిల్లాల పరిధిలో తిరుగుతుంటాడు. విధి నిర్వహణలో భాగంగా శనివారం ఉదయం కొప్పెరపాడు మీదుగా వలపర్ల వెళ్లే క్రమంలో చెక్ బుక్‌లు, ఏటీఎం కార్డులు, డిజిటల్ స్కానర్లు, కొప్పెరపాడు గ్రామ శివారులో జాతీయ రహదారిపై జారవిడుచుకున్నాడు. స్థానిక వెలుగు కార్యాలయంలో విధి నిర్వహణలో భాగంగా బల్లికురవ వస్తున్న దమ్ము అంజయ్యకు ఇవి కంటబడటంతో వాటిని తీసుకుని స్థానిక పోలీసు స్టేషన్లో ఎస్సై నాగరాజుకు అప్పగించారు. సంబంధిత బాలాజీ సింగ్ రాజపుత్ సమాచారం తెలుసుకున్న ఎస్సై నాగరాజు స్థానిక పోలీసు స్టేషన్‌కు పిలిపించి పోగొట్టుకున్న వస్తువులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా దమ్ము అంజయ్యకు బాలాజీ సింగ్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# నగేష్‌బాబుకు ఘన సన్మానం

**మార్టూరు, జులై 26, ప్రభాతవార్త**



మద్దిసత్యనారాయణ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మార్టూరు నందు స్కూల్ అసిస్టెంట్(సాంఘిక శాస్త్రం)గా పని చేయుచున్న డి.నగేష్‌బాబు రిటైర్మెంట్ సందర్భంగా శనివారం సభ ఏర్పాటు చేశారు. ఈ సభకు కర్ణాటక హైకోర్టు జడ్జి కే.మన్మదరావు హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో అద్దంకి మేజిస్ట్రేట్ అఖిల, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రూత్ మెర్సీ జాయ్, ఎంఈఓ-2 ప్రేమలత, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం నగేష్‌బాబుని ఘనంగా సన్మానించారు.

## ఐద్వా మార్కాపురం పట్టణ మహాసభను జయప్రదం చేయండి

### - జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి పిలుపు

**మార్కాపురం రూరల్, జూలై 26, ప్రభాతవార్త**



అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) మార్కాపురం పట్టణ కమిటీ సమావేశం శనివారం స్థానిక సుందరయ్య భవన్ లో ఎస్‌కె రెహనా అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా ఐద్వా జిల్లాకార్యదర్శి కంకణాల రమాదేవీ మాట్లాడుతూ ఆగస్టు 6వ తేదీన జరుగుతున్న మార్కాపురం పట్టణ ఐద్వా మహాసభను జయప్రదం చేయాలని కోరారు.మహిళల మీద నిత్యం జరుగుతున్న హింస, అత్యాచారాలకు వ్యతిరేకంగా చేపట్టబోయే ఆందోళన కార్యక్రమాలను ఈ మహాసభలో రూపొందిస్తామని తెలిపారు. మద్యం షాపులకు విచ్చలవిడిగా అనుమతులు ఇచ్చి లక్ష్యాలు పెట్టి వ్యాపారంగా మార్చడం సిగ్గుచేటైన విషయమని అన్నారు. నిత్యావసర వస్తువులు, మంచినీరు దొరకని ప్రాంతాల్లో కూడా మద్యం దొరుకుతున్నదని అన్నారు. మద్యం, మత్తు మందులు విపరీతంగా పెరగడంతో మహిళల రక్షణ లేకుండా పోయిందన్నారు. మహిళల రక్షణకు ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాలు, చర్యలు చేపట్టాలని, ప్రజా పంపిణీ వ్యవస్థను ప్రభుత్వాలు బలహీనం చేస్తున్నాయని,ఆహారభద్రత చట్టానికి తూట్లు పొడుస్తున్నాయని మండిపడ్డారు. వీటితోపాటు స్థానికంగా మహిళలు ఎదుర్కొంటున్న మంచినీటి సమస్య,శివారు కాలనీలకు ఇప్పటికీ పైపులైన్లు సక్రమంగా లేని కారణంగా ట్యాంకర్ల ద్వారానే మంచినీరు అరకొరగా అందిస్తున్న దుస్థితి మార్కాపురం పట్టణంలోనెలకొందని అన్నారు.ప్రజల కనీస అవసరాలపట్ల ప్రభుత్వాలు పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నాయని అన్నారు. ఈ మహాసభలో మహిళా సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యక్రమం తీసుకోబోతున్నామని మహిళలంతా ఈ మహాసభలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శి డికెఎం రఫీ, పట్టణ కార్యదర్శి రూబేన్ ప్రసంగించారు. ఐద్వా పట్టణ కార్యదర్శి డి శారా, పట్టణ అధ్యక్షురాలు ఎస్‌కె రెహానా బేగం,పట్టణ కమిటీ సభ్యులుబుజ్జమ్మ, ఎస్‌కె బేబీ, జి మార్తమ్మ, దేవమణి తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ ఆధ్వర్యంలో మాజీ సైనికులకు సత్కారం



**అద్దంకి , జులై 26, ప్రభాతవార్త**

రోటరీ ఆఫీసు నందు రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ ఆధ్వర్యంలో కార్గిల్ విజయ్ దివస్, విజయోత్సవ సందర్భంగా, ఆరోజు ఆ సంఘటనలో మరణించిన సైనికులకు నివాళులర్పించి, మాజీ సైనికులు శేషారెడ్డి, మేదరమెట్ల భద్రయ్య, నాగరాజు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రోటరీ అధ్యక్షులు బాచిన శివ ధర పూర్ణచంద్రరావు మాట్లాడుతూ మన సైనికులు సరిహద్దుల్లో మైనస్ 32 డిగ్రీలలో కూడా పనిచేస్తున్నారని, వారు ఎండకు ఎండుతూ ,వానకు తడుస్తూ , చలిని తట్టుకుంటూ, కుటుంబాలను వదిలివేసి వేల కిలోమీటర్లు వెళ్లి సరిహద్దు ప్రాంతాల్లో నిరంతరము గస్తీ కాస్తు మనందరినీ ప్రతిక్షణం కాపాడుతున్నారని వారి సేవలు లెక్కించలేనివని కొనియాడారు. అంతేకాకుండా కొండలపై నుంచి ముష్కరులు దాడి చేస్తుంటే కొండ కింద నుంచి మన సైనికులు ఎంతో వీరోచితంగా పోరాడి కార్గిల్ ప్రాంతంలో మన భూభాగాన్ని కాపాడుకొని, మన దేశాన్ని రక్షించుకున్నారని అటువంటి వీరులకి ఏమిచ్చినా మనం చాలా తక్కువేనని ఆయన అన్నారు. ఈ సందర్భంగా వారి సేవలను గుర్తు చేసుకోవడం చాలా మంచి దని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ దేశభక్తి కలిగి దేశం పట్ల గౌరవం కలిగి దేశాన్ని రక్షించుకోవాలని ఆ దిశగా అందరూ నడవాలని రోటరీ క్లబ్ సింగరకొండ కోరుకుంటున్నది అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రోటరీ ప్రెసిడెంట్ రాజన్న శివ ధర పూర్ణచంద్రరావు ,సెక్రటరీ అళహరి ప్రసాద్, గురుశేఖర్, కాకర్ల వెంకటేశ్వర్లు మహమ్మద్ రఫీ, లక్ష్మారెడ్డి, శేషారెడ్డి , మేదరమెట్ల భద్రయ్య ,నాగరాజు ,ఊటుకూరు రామకోటేశ్వరరావు .లేవి ప్రసాద్, పువ్వాడ రామ్‌కోటేశ్వరరావు , చిన్ని మురళీకృష్ణ ,చప్పిడి వీరయ్య ,ఇ టి ఎల్ శ్రీనివాసాయ, ఉబ్బా దేవపాలం, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆలోచనలను సాహిత్యం వైపు మరలించాలి

**అద్దంకి , జులై 26 ప్రభాతవార్త**



ప్రతిభామూర్తులు మదరసమ్మతులు 45వ సభ శనివారం రాత్రి జరిగింది. ఈ సభకు సినీ విశ్లేషకులు ఆర్‌వి రాఘవరావు అధ్యక్షత వహించారు. నందమూరి కళాపరిషత్ అధ్యక్షులు మన్నం త్రిమూర్తులు జ్యోతి ప్రజ్వలన చేశారు. సభకు ముందుగా అనమనేని వెంకటరావు, దేవపాలన, జ్యోతి చంద్రమోళి, పూలమాలలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పద్యంలో రాగాలు తగ్గించి సాహిత్యానికి విలువ ఇచ్చి పౌరాణికంగా ఎంతో విశిష్టత పొందిన వ్యక్తి పీసపాటి నరసింహమూర్తి అని రాఘవరావు అన్నారు. దేవపాలన మాట్లాడుతూ అందరూ ఆలోచనలు సాహిత్యం వైపు మరలిస్తే హాయిగా ఆనందంగా ఆరోగ్యంగా నిండు నూరేళ్లు జీవించవచ్చని అన్నారు. కొల్లా భువనేశ్వరి మాట్లాడుతూ నటనకు నిజమైన చిరునామా విలక్షణ నటుడు నాలుగు భాషలలో250 సినిమాల్లో నటించి నాటితరం నుండి నేటి తరం వరకు విలక్షణమైన నటుడుగా ప్రజలు కొనియాడటమే శరత్ బాబు సినిజీవితం అని భువనేశ్వరి అన్నారు. దేవపాలన, చంద్రమౌళిల ఇరువురి పుట్టినరోజులు ఈమాసంలో జరిగిన సందర్భంగా వారు ఇరువురిని సభ సన్మానించినది. ఈ కార్యక్రమంలో పిసిహెచ్ కోటయ్య, అన్నమనేని వెంకటరావు, చప్పిడి వీరయ్య, వారణాసి రఘురాం శర్మ, దివాకర్ దత్తు, శ్రీరామచంద్రమూర్తి,శ్రావణ్‌కుమార్,తాళ్లూరునాగేశ్వరరావు, లేవీ ప్రసాద్, లకరాజు శ్రీనివాసరావు, మీరావలి తదితరులు పాల్గొన్నారు.

### కమలా కాన్సెప్ట్ స్కూల్ నందు ఘనంగా కార్గిల్ విజయ దివాస్ వేడుకలు

**మార్కాపురం రూరల్, జూలై 26 ,ప్రభాతవార్త**



మార్కాపురం పట్టణంలోని కమలా కాన్సెప్ట్ స్కూల్ నందు శనివారం ఘనంగా కార్గిల్ విజయ్ దివాస్ వేడుకలను జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం కమలా కాన్సెప్ట్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎంపి పుల్లయ్య ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం పుల్లయ్య మాట్లాడుతూ కార్గిల్ విజయ్ దినోత్సవం ప్రతిఏటా జూలై 26న దేశవ్యాప్తంగా జరుపబడుతుందని, 1999 జూలై 26న భారత సైన్యం పాకిస్తాన్ సైన్యంపై విజయం సాధించిన దానికి గుర్తుగా ఈ రోజును కార్గిల్ విజయ దివాస్ జరుపుకుంటున్నామని తెలియజేశారు. ఈ రోజు దేశ రాజధాని న్యూఢిల్లీలోని ఇండియా గేట్ వద్ద జరిగే వేడుకల్లో భారత ప్రధాని నరేంద్రమోడీ పాల్గొని అమలవీరులకు నివాళులు అర్పిస్తారు అని తెలిపారు. అంతేకాకుండా పిల్లలు దేశభక్తి, దేశంపట్ల జాతీయ సమైక్యత పట్ల అవగాహన కలిగి ఉండాలని తద్వారా ఈ దేశం యొక్క అత్యున్నత పౌరులుగా ఎదగాలని వారు ఆకాంక్షించారు. అనంతరం జరిగిన కార్యక్రమాలలో విద్యార్థులు కార్గిల్ విజయ్ దివాస్ ఆకారంలో కూర్చొని దేశభక్తిని చాటేటటువంటి పిరమిడ్స్ రూపాలతో విద్యార్థులను అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

## అభివృద్ధికి దూరమవుతున్న మార్కాపురం పరిశ్రమలు

### - చేయూత ఇవ్వమని కార్మిక మంత్రి వాసంశెట్టిని కలిసిన బిజేపి కృష్ణారావు

**మార్కాపురం రూరల్, జూలై 26 ,ప్రభాతవార్త**



మార్కాపురం పట్టణంలోని పంచాయితీరాజ్ గెస్ట్ హౌస్ నందు కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్‌ను నియోజకవర్గం బిజేపి ఇన్చార్జి పివి కృష్ణారావు శనివారం కలిసి వినతిపత్రం అందించారు. మార్కాపురం పట్టణంలోని పలకల పరిశ్రమతోపాటు పలు పరిశ్రమలు ఉన్నప్పటికీ అభివృద్ధి లేక వెనకబడి పోతూ పరిశ్రమలలో పనిచేసునతన్న కార్మికులు జీవన ఉపాధఙ కోసం వలసలు వెళ్ళవలసిన పరిస్థితి నెలకొన్న తరుణంలో మార్కాపురంలోని పరిశ్రమలను నూతన రూపుదిద్దాలని కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్‌ను పివి కృష్ణారావు కోరారు. వెనుకబడిన పశ్చిమ ప్రాంతంలో ఎంతోమంది కార్మికులు ఉన్నప్పటికీ జీవనోపాధి లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ వలసలు వెళ్లవలసిన పరిస్థితి వచ్చిందని మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. దయచేసి కార్మికులకు తగిన న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పాదర్తి ఆంజనేయులు డాక్టర్ కిరణ్ సతీష్, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### నల్లగట్లలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంపై ఇంటింటి ప్రచారం

**గిద్దలూరు, జూలై 26 ,ప్రభాతవార్త**



గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి సూచనల మేరకు మండలంలోని నల్లగట్లగ్రామం లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా శనివారం మండల నీటి సంఘం చైర్మన్ ముక్కర శ్రీనివాసరెడ్డి, వార్డు సభ్యులు ఆవుల గోపాల్‌లతో పాటు పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు గ్రామంలోని ఇంటింటిని సందర్శించి ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాల గురించి వివరించారు. అనంతరం కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పనితీరుపై ప్రజల నుంచి అభిప్రాయాలను తెలుసుకున్నారు. అనంతరం కూటమి ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

7_7.qxd 7/26/2025 11:54 PM Page 1



## నవోదయ ప్రవేశ పరీక్ష దరఖాస్తుకు జూలై 29 తుదిగడువు




**మార్కాపురం రూరల్, జూలై 26, ప్రభాతవార్త**
మార్కాపురం తర్లుపాడు మండలంలోని కలుజువ్వలపాడు గ్రామంలో ఉన్న జవహర్ నవోదయ విద్యాలయంలో 2025-26 విద్యా సంవత్సరం నందు 6వ తరగతి ప్రవేశానికి ఈనెల29లోగా దరఖాస్తు చేసుకోవాలని విద్యాలయ ప్రాచార్యులు బ్రహ్మానంద్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల ధృవీకరణ పత్రాలు ఆన్‌లన్‌లో అప్‌లోడ్ చేయడంలో సాంకేతిక సమస్యలు తలెత్తుతున్న కారణంగా అవి ఈ సమయంలో అవసరం లేదని విద్యార్థులే నేరుగా దరఖాస్తులు చేసుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించింది అన్నారు. పశ్చిమ ప్రకాశం జిల్లాలోని 5వ తరగతి చదువుతున్న విద్యార్థులు అందరూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పత్రికాముఖంగా కోరారు.

## మాకంవారి వివాహ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే తాటిపర్తి



**త్రిపురాంతకం, జూలై 26 ,ప్రభాతవార్త**
మండల కేంద్రంలోని మిట్టపాలెం గ్రామంలో శనివారం జరిగిన మాకం దీనదయాళ్, రోజ్ ఆశీర్వాదం ద్వితీయ కుమారుడు రాయల్ మేకన్, శిరీషల వివాహ వేడుకలో యర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించారు. ముందుగా ఎమ్మెల్యే చంద్రశేఖర్ గ్రామంలోకి రాగానే అప్పటివరకు ఆయన రాకకోసం ఎదురుచూస్తున్న గ్రామస్తులు, అభిమానులు పెద్దఎత్తున అక్కడికి చేరుకుని పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించి బాణసంచాలు పేల్చి మేలవాయిద్యాలతో కళ్యాణమండపం వరకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన వేధిక మీదకు వెళ్ళి నూతన వధువరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అభిమానులకు అభివాదం చేస్తూ అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ అందరివాడిగా అందరిలో ఒకడిగా మమేకమయ్యారు. ఆయన వెంట మాజీ మండల కన్వీనర్ సింగారెడ్డి పోలిరెడ్డి, జడ్‌పిటిసి జాన్ పాల్, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు శేషం రంగబాబు నాయుడు, మాజీ సర్పంచ్ మురారి గాలయ్య యాదవ్, వెల్లంపల్లి సర్పంచ్, జిల్లా ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు బాలకోటిరెడ్డి, యూత్ నాయకులు ఆళ్ల కృష్ణారెడ్డి, అభిమానులు, కార్యకర్తలు విరివిగా పాల్గొన్నారు.

## ఆలయాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ మంత్రి ఆనంకు ఎమ్మెల్యే ముత్తుముల వినతి



**గిద్దలూరు, జూలై 26 ,ప్రభాతవార్త**
రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి వర్యులు, ప్రకాశం జిల్లా ఇన్చార్జి మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి శనివారం ఉదయం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి గిద్దలూరు నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన అంశాలను మంత్రికి వినిపించారు. గిద్దలూరు నియోజకవర్గంలోని దేవాలయాలకు సంబంధించిన డిడిఎన్ఎస్ స్కీమ్ త్వరితగతిన విడుదల చేయాలని, ఇప్పటికే మంజూరైన ట్రైబల్ వెల్ఫేర్ బాలికల గురుకుల పాఠశాల నిర్మాణానికి డిఎంఎఫ్ నిధులను విడుదల చేయాలని, సిజిఎఫ్ గ్రాంట్ నుండి బేస్తవారిపేట మండలం, మోక్షగుండంలోని శ్రీముక్తేశ్వర స్వామి దేవస్థానం, గిద్దలూరు మండలం నరవ గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయం, కొమరోలులోని శ్రీ రామాంజనేయ స్వామి దేవస్థానం, శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానాల అభివృద్ధికి అవసరమైన నిధులు కేటాయించవలసిందిగా అభ్యర్థించారు. ఈ అంశాలపై ఆయన సానుకూలంగా స్పందించి ఆలయాల అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.

## అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన ఐసీడీఎస్ జిల్లా పీడీ సువర్ణ





**సంతనూతలపాడు, జూలై 26, ప్రభాతవార్త**
సంతనూతలపాడులోని వడ్డెరపాలెం మండలపరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో గలనాలుగవ అంగన్‌వాడీ కేంద్రాన్ని శనివారం నాడు జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరక్టర్ సువర్ణ తనిఖీ చేశారు. చిన్నారుల బరువు, ఎత్తులను కొలిపించారు. పాఠశాలను పీడీ సువర్ణ పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారం ద్వారా చిన్నారులు ఒక పక్క ఎదుగుదల,మరొక పక్క ఆటపాటలతో కూడిన విద్యను పొందాలని ప్రాజెక్టుడైరక్టర్ సువర్ణ పేర్కొన్నారు.ఎర్లీ చైల్డ్ ఎడ్యుకేషన్‌డేలో భాగంగా చిన్నారుల ఎదుగుదల తదితర వాటిపై ఆమె సమీక్షించారు.అంగన్‌వాడీ కేంద్రాలు బలోపేతానికి నడుం బిగించాలని ప్రాజెక్టు డైరక్టర్‌సువర్ణఈ సందర్భంగా ఆదేశించారు .తల్లులు తమ పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించి నాణ్యమైన పౌష్టికాహారంతో పాటు, ఆట పాటలతో కూడిన విద్యను పొందాలని పీడీసువర్ణ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మద్దిపాడు ఐసీడీఎస్‌సీడీపీఓ ఇవాంజలిన్, సంతనూతలపాడు ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సావిత్రి, అంగన్‌వాడీ టీచర్ పద్మావతి, తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.

## టీడీపీ నేత తన్నీరుకు ఎమ్మెల్యే విజయ్‌కుమార్ ఘన నివాళులు



**సంతనూతలపాడు, జూలై 26, ప్రభాతవార్త**
సంతనూతలపాడులో మాజీ జడ్పీటీసీ, టీడీపీ నేత తన్నీరు శ్రీనివాసరావు సోదరుడు రామకోటేశ్వరరావుకు శనివారం నాడు సంతనూతలపాడు శాసనసభ్యులు బీఎన్ విజయ్‌కుమార్ ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా రామకోటేశ్వరరావు చిత్రపటానికి ఎమ్మెల్యే విజయ్‌కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. రామకోటేశ్వరావు సతీమణి వెంకటేశ్వరి సోదరుడు తన్నీరు శ్రీనివాసరావుకు ఎమ్మెల్యే విజయ్‌కుమార్ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్బూరి శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ రంపతోటి అంకారావు, మండల తెలుగు యువత అధ్యక్షులు ముప్పరాజు శ్రీనివాసరావు, మార్కెట్ కమిటీ డైరక్టర్ కేవీ శ్రీలత, మండల టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు కే.గోపి కృష్ణ, మంగమూరు సొసైటీ అధ్యక్షులు నల్లూరి నారాయణరావు, సంతనూతలపాడు సిండికేట్ సొసైటీ డైరక్టర్ ఎం.రామకృష్ణారెడ్డి, మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శి మార్పుడి జనార్థన్, టీడీపీ నాయకులు వలేటి తిరుపతిస్వామి, ఎస్‌కే నాయబ్, దుంపా సుబ్బారెడ్డి, ఆనాల శ్రీను, షేక్ కాలేషా, కే.ఆంజనేయులు, కొప్పోలు శ్రీను, అద్దేపల్లి కోటంరాజు, నల్లూరి ఝాన్సీ, మద్దిరాల శ్రీను, సుబ్బారావు, ఎస్.ఉమ, కుంచాల మాధవ, భువన్న శ్రీను, తన్నీరు గోపికృష్ణ, జి.నవీన్, పక్కూర్, కే.కోటేశ్వరరావు, తదితరులు రామకోటేశ్వరరావుకు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

## వెల్ఫేర్, ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు సమీక్ష నిర్వహించిన ఎంపీడీఓ సురేష్‌బాబు




**సంతనూతలపాడు, జూలై 26, ప్రభాతవార్త**
సంతనూతలపాడు మండల పరిషత్ కార్యాలయంలో శనివారం నాడు మండల స్థాయిలో వెల్ఫేర్ అసిస్టెంట్, ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు శనివారం నాడు ఎంపీడీఓ డి.సురేష్‌బాబు సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ ప్రాధాన్యతకు సంబంధించి పలు పథకాలపై ఎంపీడీఓ సురేష్‌బాబు వారితో సమీక్షించారు. పీ-4 కు సంబంధించి బంగారు కుటుంబాలు, అడాప్షన్, డేటా రీవాల్యుడేషన్ తదితర వాటిపై ఎంపీడీఓ వివరించారు. గ్రామాల్లో శానిటేషన్ పక్రియను చేపట్టాలన్నారు. డోర్ టు డోర్ గార్బేజ్ కలెక్షన్ కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. శానిటేషన్ కార్యక్రమాన్ని పగడ్బందీగా నిర్వహించాలన్నారు. సచివాలయం సిబ్బంది సమన్వయంతో పని చేయాలన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ ఎంపీడీఓ రమణమ్మ, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ మధుసూదనరావు, వెల్ఫేర్ ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేకు స్వాగతం పలికిన నాయకులు

**కొనకనమిట్ల, జూలై 26, ప్రభాతవార్త**
మండలంలోని చినమనగుండంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి హాజరైన కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డిలకు తొలుత ఎదురేగి చినమనగుండం నాయకులు ఘన స్వాగతం పలికారు. పూలమాలలు వేసి శాలువాలు కప్పి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ మోరబోయిన బాబురావు, మండల నాయకులు చినమనగుండం గ్రామ నాయకులు కొల్లా కోటేశ్వరరావు, చప్పిడి రాహుల్, చెరుకూరి చెన్నకేశవులు, గుత్తా శ్రీను, పమిడి శివయ్య, సురేష్, ఆదినారాయణ, గుత్తా రామారావులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణ, విలువలతో చదివితే జీవితంలో ఉన్నత శిఖరాలు అందుకుంటాం

### - ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డి విద్యార్థులకు స్ఫూర్తిదాయక సందేశం




**కనిగిరి, జూలై 26, ప్రభాతవార్త**
విద్యార్థులు క్రమశిక్షణ, విలువలతో కూడిన విద్యను చదువుకుంటే జీవితంలో ఉన్నత లక్ష్యాలను చేరుకోవడం సాధ్యమవుతుందని ఐపీఎస్ అధికారి ఎం.ఉదయ్ కృష్ణారెడ్డి అన్నారు. శనివారం కనిగిరి పట్టణంలోని పవిత్ర ఫంక్షన్ హాల్‌లో ఎంహెచ్ఆర్ పాఠశాల విద్యార్థులకు మోటివేషన్ క్లాస్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు హీరోలవ్వాలంటే మంచి ప్రవర్తనతో పాటు సమాజానికి సేవ చేసే గుణం కలిగి ఉండాలి. తల్లిదండ్రులు, గురువుల ఆశీస్సులు పొందేందుకు ప్రతి రోజు నమస్కరించాలి. మంచి పాఠశాల జీవితమే భవిష్యత్తుకు బలమైన పునాది అవుతుంది అని వివరించారు. పాజిటివ్ థింకింగ్- విజయం సాధించే ఆయుధం ఉదయ్ కృష్ణారెడ్డి సూచించారు. నిర్దిష్టమైన లక్ష్యంతో ముందుకెళ్తే ఏదైనా సాధ్యమే. టీవీ, సెల్‌ఫోన్ వలయాల్లో చిక్కుకోకుండా విద్యపై, ఎన్సీసీ, స్కౌట్స్ వంటి సానుకూలమైన అలవాట్లపై దృష్టి పెట్టాలి. తరగతిలో చెప్పే పాఠాలను శ్రద్ధగా విని, సమాజం గురించి తెలుసుకోవడం అలవాటు చేసుకోవాలి. పత్రికలు చదివే నైపుణ్యం అభివృద్ధి చేసుకోవాలి అని సూచించారు. ఎంహెచ్ఆర్ పాఠశాలలో విద్యార్థులు కలెక్టర్, ఏపీఎస్ వంటి ఉద్యోగాలు సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులతో అనుసంధానంగా మాట్లాడుతూ వారి సందేహాలకు సమాధానాలు ఇచ్చారు. డీఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్ మాట్లాడుతూ తాను పేద రైతు కుటుంబంలో పుట్టి చదువుతోనే గ్రూపు- 1 ఉద్యోగాన్ని సాధించానని చెప్పారు. విద్యార్థులు కూడా కష్టపడి చదివితే ఏవైనా లక్ష్యాలు చేరుకోగలరని ధైర్యం కలిగించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెర్ ఎం.హనుమంతరావు, ప్రిన్సిపాల్ వరుణ్ కుమార్, ఉపాధ్యాయ సంఘాల నేతలు రామిరెడ్డి, జనవిజ్ఞాన వేదిక జిల్లా నాయకులు వి.మాలకొండారెడ్డి, రిటైర్డ్ ఉపాధ్యాయుడు ఏ.నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు. వారు విద్యార్థులు చక్కగా చదివి భవిష్యత్తులో ఉన్నత స్థానాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ మోటివేషన్ సెషన్ విద్యార్థుల్లో స్ఫూర్తి నింపిందంటూ అందరూ ప్రశంసలు కురిపించారు.

## కనిగిరి స్వర్గధామ అభివృద్ధికి కృషి

### - మున్సిపల్ కమీషనర్ పిల్లి కృష్ణమోహన్



**కనిగిరి, జూలై 26, ప్రభాతవార్త**
కనిగిరిలో హిందూ స్మశాన వాటిక స్వర్గధామం అభివృద్ధిపై మున్సిపల్ కమీషనర్ కృష్ణమోహన్‌రెడ్డి శనివారం విస్తృతంగా పరిశీలన నిర్వహించారు. ఇప్పటి వరకు జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను సమీక్షించిన ఆయన భవిష్యత్తులో చేపట్టాల్సిన పనులపై కూడా సమగ్ర అవగాహన పొందారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు కమీషనర్‌కి కృతజ్ఞతలు తెలియజేశారు. స్వర్గధామ నిర్మాణాన్ని సజావుగా చేపట్టినందుకు కమీషనర్ కమిటీ సభ్యులను అభినందించారు. కమిటీ చైర్మన్ దేవకి సుబ్రహ్మణ్యం, కార్యదర్శి శిరుప గోవర్ధన్‌రెడ్డి, ముత్యాల శ్రీనివాస్‌రెడ్డి తదితరులు అవసరమైన అభివృద్ధి అంశాలను కమీషనర్ దృష్టికి తీసుకువచ్చారు. దాతృత్వంలో నిర్మాణాలు- మానవత సేవా సంస్థ ప్రణాళికలు మానవత సేవా సంస్థ కోశాధికారి కేవీ రమణారెడ్డి దాతృత్వంతో నిర్మించిన వసతి గృహాన్ని కమీషనర్‌కు చూపించారు. ఈ సందర్భంగా మానవత సేవా సంస్థ బాధ్యులు సోమిశెట్టి శ్రీనివాసులు, వాగిచెర్ల వెంకటేశ్వర్లు(చైర్మన్), తానిగుండాల శ్రీనివాసరెడ్డి, బొగరపు శ్రీనివాస్, డాక్టర్ ఆర్ఎంపీ శేఖర్, మాంటిసోరి పిచ్చిరెడ్డి, కోమటిగుంట్ల బాబురానవు, జగన్‌మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**త్వరలో అన్ని వసతులతో స్వర్గధామ ప్రారంభం :**
త్వరలో స్వర్గధామంలో అన్ని వసతులు కల్పించి ప్రజలకు అందుబాటులోకి తేవాలని, ప్రజలందరూ తమ వంత సహకారాన్ని అందించాల్సిందిగా కమిటీ సభ్యులు కోరారు.

## గుంటుపల్లిలో సామాజిక తనిఖీ ర్యాలీ



**బల్లికురవ, జూలై 26, ప్రభాతవార్త**
మండలంలోని గుంటుపల్లి పంచాయతీ శివారు కొత్తపాలెం గ్రామంలో శనివారం ఎస్ఎస్ఏటి.డైరక్టర్ శ్రీకాంత్ పర్యవేక్షణలో సామాజిక తనిఖీ బృందం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఉపాధి హామీ పథకంలో పాల్గొని శ్రామికులకు హక్కులు ఎంపిక చేయబడిన పనులు, సామాజిక తనిఖీ అంశాల గురించి ప్రత్యేకంగా వివరించారు.

## తహశీల్దార్‌గా రమణారావు బాధ్యతల స్వీకరణ



**తాళ్లూరు, జూలై 26, ప్రభాతవార్త**
తాళ్లూరు మండల నూతన తహశీల్దార్‌గా బచ్చల వెంకట రమణారావు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన పామూరు తహశీల్దార్‌గా పని చేస్తూ సెలవులో ఉన్నారు. సెలవు అనంతరం తాళ్లూరు తహసీల్దార్ బదిలీపై వచ్చారు. ఇప్పటి వరకు ఇన్‌ఛార్జీ తహశీల్దార్‌గా ముండ్లమూరు తహసీల్దార్ లక్ష్మీనారాయణ ఉన్నారు. తహశీల్దార్ రమణారావు మాట్లాడుతూ రెవెన్యూ సంబంధ సమస్యలు ఉంటే కార్యాలయానికి వచ్చి పనులు చేయించుకోవాలన్నారు. రైతులు, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి సేవలు అందిస్తానన్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహశీల్దార్‌ను రెవెన్యూ అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి మిఠాయిలు అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ఫణేంద్ర, ఆర్ఐ అనూష, వీఆర్వోలు పి.చంద్రశేఖర్‌రావు, నాగలక్ష్మీ, నాగూర్ బి, సిబ్బంది చందు, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబాలను ఆదుకోవాలి



**తాళ్లూరు, జూలై 26, ప్రభాతవార్త**
పేదరికంలేని సమాజ లక్ష్యం కోసమే రాష్ట్ర ప్రభుత్వం పీ 4 పథకాన్ని రూపొందించిందని జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఈడీ, మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వరరావు అన్నారు. శివరాం పురం గ్రామంలో శనివారం పీ-4కార్యక్రమంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో మొత్తం 54 కుటుంబాలను పీ-4 కార్యక్రమంలో గుర్తించగా అందులో కొన్ని కుటుంబాలను పీ-4 కు అనర్హులుగా గుర్తించిన ప్రత్యేక అధికారి మరొకసారి పరిశీలించాలని ఆదేశించారు. మిగిలిన కుటుంబాలకు అవసరమైన రేషన్‌కార్డు,గ్యాస్‌కనెక్షన్, అభివృద్ధి చెందటానికి కావాల్సిన చేయూత గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ దార హనుమంతరావు, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ వాలి, పంచాయతీకార్యదర్శి షహనాజ్ బేగం, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పోలు మాల్యాద్రి రెడ్డి మృతదేహానికి నివాళులర్పించిన దద్దాల నారాయణ యాదవ్



**పామూరు, జూలై 26, ప్రభాతవార్త**
పామూరు మండలం లక్ష్మీనరసాపురం పంచాయతీకి చెందిన వైసీపీ నాయకులు పోలు మాల్యాద్రి రెడ్డి అనారోగ్యం కారణంగా నిన్న మరణించారు. ఈ విషయం తెలుసుకొని ఈ రోజు ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించిన కనిగిరి వైసీపీ ఇన్‌ఛార్జీ దద్దాల నారాయణయాదవ్ మాల్యాద్రి రెడ్డి పార్థివ దేహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఆయన కుమారుడు పోలు మోహన్‌ను ఓదార్చారు. వారి కుటుంబ సభ్యులకు ఈ సందర్భంగా ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన మృతికి సంతాపం తెలిపి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు గంగసాని హుస్సేన్‌రెడ్డి, చప్పిడి సుబ్బయ్య, కల్లూరి రామిరెడ్డి, గట్ల విజయభాస్కర్‌రెడ్డి, జొన్నలగడ్డ గోవిందయ్య, శ్రీరామ శ్రీనివాసులు, జక్కు కృష్ణారెడ్డి, జక్కు శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ మన్నేపల్లి శేఖర్, జక్కు సుబ్బారెడ్డి, తువ్వ మాలకొండారెడ్డి, కోటిరెడ్డి రామనారాయణరెడ్డి, చుండి మస్తాన్, గోల్కొండ రెడ్డి, మాలే కృష్ణారెడ్డి, మన్నేపల్లి ప్రతాప్, వేముల నారాయణ తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## గూడూరి ఎరిక్షన్‌బాబు సక్సెస్



**పెద్దదోర్నాల, జూలై 26, ప్రభాతవార్త**
యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జీ గూడూరి ఎరిక్షన్‌బాబు నేతృత్వంలో పెద్దదోర్నాలలో శనివారం జరిగిన సుపరిపాలన, ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం సూపర్ సక్సెస్ అయింది. ఈ కార్యక్రమం జిల్లాకే ఆదర్శంగా మారింది.ప్రజల సేవే ధ్యేయంగా ముందుకు సాగుతున్న ఆయన నాయకత్వం త్వరలోనే మరింత ఉన్నత స్థాయికి ఎదుగుతుందని స్థానికులు అభిప్రాయం.ఆయన నాయకత్వాన్ని బలపరిచేందుకు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా వేలాదిగా మహిళలు సభకు హాజరు కావడం విజయవంతంగా నిలిచింది. పెద్దదోర్నాలలో టీడీపీ కూటమి నాయకులు మహిళలు కార్యకర్తలతో నిండిపోయింది. దీంతో గూడూరి ఎరిక్షన్‌బాబు సూపర్ సక్సెస్ అయ్యారు.శాంతి భద్రతలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాలతో మార్కాపురం డీఎస్పీ యు.నాగరాజు, ఎస్సై వి.మహేష్, పలువురు అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## గుడ్ టచ్, బ్యాడ్ టచ్, సైబర్ క్రైమ్, పోక్సో చట్టాలపై అవగాహన



**సంతనూతలపాడు, జూలై 26, ప్రభాతవార్త**
సంతనూతలపాడు మండలం మద్దులూరు హైస్కూల్ నందు శనివారం నాడు విద్యార్థులకు సంతనూతలపాడు ఎస్సై వేజెండ్ల అజయ్‌బాబు ఆధ్వర్యంలో గుడ్ టచ్ బ్యాడ్ టచ్, సైబర్ క్రైమ్, రోడ్డు ప్రమాదాలు,పోక్సో చట్టాలపై అవగాహన కల్పించారు. నిఘా నిమిత్తం డ్రోన్‌తో పాఠశాల పరిసర ప్రాంతాలు, గ్రామ శివారులో ఏరియల్ సర్వే నిర్వహించారు. గ్రామ పరిధిలో పేకాట, కోడిపందాలు తదితర అసాంఘిక కార్యక్రమాలకు ప్రజలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోనున్నట్లు ఎస్సై హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మద్దులూరు హైస్కూల్ హెచ్ఎం శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉపాధి కల్పనే కూటమి ప్రభుత్వ లక్ష్యం

### - సూపర్‌సిక్స్ పథకాలన్నింటిని అమలు చేస్తాం - వెలుగొండ ప్రాజెక్టును 2026కు పూర్తి - కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి





**కొనకనమిట్ల, జూలై 26, ప్రభాతవార్త**
రాష్ట్రంలో పరిశ్రమలు నెలకొల్పి నిరుద్యోగు లందరికి ఉపాధి కల్పించాలన్నదే కూటమి ప్రభుత్వ ధ్యేయమని, సూపర్‌సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేయడం జరుగుతుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. శనివారం చినమనగుండంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా జరిగిన సభలో ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. 2026 సంవత్సరం నాటికి వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. 151 సీట్లతో గద్దెనెక్కిన మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అహంకార పూరిత పాలన సాగించారని, మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రతిపక్షాన్ని తిట్టడమే అజెండాగా పెట్టుకున్నారని ఎద్దేవ చేశారు. అమ్మఒడి పథకం కింద తొలుత జగన్‌మోహన్‌రెడ్డి చదువుకునే పిల్లలందరికి నిధులు ఇస్తామని చెప్పి ఇంట్లో ఒక్కరికే ఆ పథకం కింద నిధులు మంజూరు చేశారన్నారు. నేడు కూటమి ప్రభుత్వం ఎంత మంది పిల్లలు చదువుతుంటే అందరికి తల్లికి వందనం కింద నిధులు మంజూరు చేశారని గుర్తు చేశారు. మాట తప్పింది మీరేనని, వెలుగొండ ప్రాజెక్టు పూర్తి కాకుండానే ప్రారంభించటం సిగ్గు చేటన్నారు. ఈ రాష్ట్రానికి పట్టిన శని, దరిద్ర్యం మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని విమర్శించారు. ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ సూపర్‌సిక్స్ పథకాలు అర్హులకు చేరాలన్నదే ప్రభుత్వం లక్ష్యమని, మార్కాపురం జిల్లా పక్రియ ఏర్పాట్లు ప్రభుత్వం కసరత్తు చేస్తుందన్నారు. తాగునీటి సమస్య చినమనగుండం గ్రామంలో ఉందని ఎమ్మెల్యే కందుల ఎంపికి చెప్పగా స్పందించిన ఆయన తమ నిధుల నుంచి ఆర్ఓ ప్లాంట్ పైపులైను ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ కుటమి ప్రభుత్వం మోసం చేసిందని, వైసీపీ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, మోసం చేసింది వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వమేనని రాళ్ల, చెప్పులతో దాడులు చేయించారని, కష్టపడి పని చేసే ప్రభుత్వంపై బురదజల్లడం సమంజసం కాదన్నారు. త్వరలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అన్నదాత సుఖీభవ కింద రైతులకు కేంద్ర నిధులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వం త్వరలో నిధులు మంజూరు చేస్తుందన్నారు. ఈ ప్రాంతంలో బయోగ్యాస్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయటం జరుగుతుందని వేలాది మందికి ఉపాధి లభిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ కన్వీనర్ మోరబోయిన బాబురావు, గొట్లగట్టు సర్పంచ్ పెరికే సుఖదేవ్, వైస్ ఎంపీపీ సానికొమ్ము వెంకటేశ్వరరెడ్డి, మాజీ మండల కన్వీనర్లు కనకం నరసింహారావు, వి.వెంకట రామిరెడ్డి, నాయకులు కుందురు కాశిరెడ్డి, టీడీపీ మండల ఉపాధ్యక్షుడు కే.సాల్మన్, పొదిలి ఏఎంసీ వైస్ చైర్మన్ తిమోతి తదితరులు పాల్గొన్నారు.

8_8.qxd 7/26/2025 11:57 PM Page 1



## గాయపడిన విద్యార్థిని పరామర్శించిన మంత్రి స్వామి



**ఒంగోలు, జూలై 26, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర హాస్టల్‌లో శుక్రవారం రాత్రి జరిగిన అగ్నిప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఎనిమిదో తరగతి విద్యార్థి స్వర్ణ అంజిని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా బాలవీరాంజనేయస్వామి శనివారం ఒంగోలు రిమ్స్ ఆసుపత్రికి వద్దకు వెళ్లి పరామర్శించారు.ఈసందర్భంగా ఆసుపత్రి బెడ్ వద్ద ఉన్న బాలుడు ఆరోగ్య పరిస్థితిని మంత్రి స్వామి వైద్యులను అడిగి తెలుసుకున్నారు.మెరుగైన వైద్యం అందించాలంటూ వైద్య సిబ్బందిని ఆదేశించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ హాస్టళ్లలో విద్యార్థుల ఆరోగ్యం భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోంది. ఘటనపై సమగ్ర విచారణ జరిపించి, నిర్లక్ష్యానికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం అని అన్నారు.బాలుడి తల్లిదండ్రులను మంత్రి స్వయంగా కలుసుకుని ధైర్యం చెప్పారు.మీ బిడ్డ ఆరోగ్యంపై ప్రభుత్వం పూర్తి బాధ్యత తీసుకుంటుంది అంటూ భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లాఅధికారులు, వైద్యసిబ్బంది, విద్యాశాఖ ప్రతినిధులు,స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## బిల్డర్లకు నిర్వాసితులకు న్యాయం జరిగే విధంగా నిర్మాణ నియమాలు మార్చాలి



**చీరాల, జులై 26, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేస్తోన్న భవన నియంత్రణ పథకం అనేది ఆమోదించిన భవన ప్రణాళికలకు విరుద్ధంగా నిర్మించిన నిర్మాణాలను జరిమానా ఆధారంగా చట్టబద్ధం చేయడమే లక్ష్యంగా ఉంది. ఇది తొలుత దృష్టిలో శుభప్రయత్నంలా కనిపించినా, వాస్తవంగా చూస్తే సమర్థవంతమైన పర్యవేక్షణ లోపాన్ని కప్పిపుచ్చే విధంగా మారుతోంది. నిజంగా బాధాకరమైన విషయం ఏమిటంటే..నిర్మాణ తప్పిదాలుబిల్డర్లు చేయగా,వాటి జరిమానాలు అమాయక గృహ కొనుగోలుదారులపై వేయబడుతున్నాయి. ఇది సరైనది కాదు. చట్టాన్ని ఉల్లంఘించిన వారిని వదిలేసి, ఎటువంటి తప్పు చేయని ప్రజలపై ఆర్థిక భారం మోపడం అన్యాయమైంది. అక్రమమైంది. నిర్మాణం పూర్తయ్యే వరకు అధికారులు ఎందుకుమౌనం పాటిస్తున్నారు..? నిర్మాణ సమయంలోనే ఆమోదించిన ప్లాన్ పాటించామా లేదా అనిఅధికారులు ఎందుకు తనిఖీ చేయరు..? తర్వాత జరిమానా తీసుకొని చట్టబద్ధత కల్పించడం ఎందుకు ప్రోత్సహిస్తున్నారు..? అని అన్నారు. నిర్మాణ దశలోనే తప్పక తప్పనిసరిగా తనిఖీలు జరగాలన్నారు. మార్పులు చేయాల్సిన అవసరమైతే, అధికారికంగా రుసుములతో ఆమోదించాల్సిన విధానం ఉండాలి. బిల్డర్లు, డెవలపర్లు తప్పు చేస్తే వారే జరిమానా చెల్లించాలి.. కొనుగోలుదారులు కాదు. విక్రయ ఒప్పందాల్లో ఏవైనా మార్పులు, అంతరాలు స్పష్టంగా పేర్కొనాలి.పాలకులు, అధికారులు న్యాయబద్ధతకు, పారదర్శకతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి. ప్రస్తుత విధానం వల్ల అక్రమ నిర్మాణాలకు ప్రోత్సాహం లభిస్తోంది. భవిష్యత్తులో ఇది పట్టణాభివృద్ధికి ఒక ముప్పుగా మారే ప్రమాదం ఉంది.కనుక ప్రభుత్వం తక్షణమే స్పందించి,బీఆర్ఎస్/బీపీఎస్ విధానాన్ని సమీక్షించి, ప్రజా ప్రయోజనాలను కాపాడేలా నూతన విధానాన్ని రూపొందించాలని నక్కల వెంకట రమణారావు పేర్కొన్నారు.

## మృతుని కుటుంబానికి ఎన్ఆర్అండ్ పీఎం హైస్కూల్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం



**చీరాల, జులై 26, ప్రభాతవార్త**

చీరాల ఎన్ఆర్ అండ్ పీఎం హైస్కూల్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గ్రౌండ్ నందు చిమ్మి,శుభ్రం చేసే ఒప్పంద కార్మికురాలు యాజలి మహాలక్ష్మి భర్త లివర్ ట్రబుల్‌తో చనిపోయిన కారణంగా అసోసియేషన్ సభ్యులను కలిసి ఆర్థిక సహాయం చేయమని కోరారు. వాకర్స్ అసోసియేసన్ ఆధ్వర్యంలో ఉదయం వారి తోడి కోడలుకి రూ.4వేలు నగదు అందజేశారు. కార్యక్రమంలో పోలుదాసు రామకృష్ణ, చారగుళ్ళ గురు ప్రసాద్, నారాయణమూర్తి, దేగల తిరుపతిరావు, వంగర పూర్ణచంద్రరరావు, గుద్దంటి రమేష్, బాబు, కూనిశెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో గర్భిణీలకు పాలు, బ్రెడ్లు, పండ్లు అందజేత




**చీరాల, జులై 26, ప్రభాతవార్త**

చీరాల రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో గవర్నమెంట్ హాస్పిటల్ నందు తల్లి బిడ్డ సంరక్షణ కార్యక్రమం కింద 26మంది గర్భిణీ స్త్రీలకు పండ్లు, బ్రెడ్లు, బిస్కెట్ ప్యాకెట్లు, పౌష్టికాహారం పిల్లలకు జుబ్బాలు అందజేసి, మంచి ప్రోటిన్స్, ఫ్రూట్స్, విటమిన్స్ ఉన్న ఆహారం తీసుకోవాలని సూచన చేయడం జరిగింది. కార్యక్రమంలో జాలాది కృష్ణమూర్తి, తిరుమలశెట్టి లక్ష్మీప్రతాప్, పోలుదాసు రామకృష్ణ, బి.హేమంత్ కుమార్, డాక్టర్ బాబురావు, డాక్టర్ ఎం.నాగేశ్వరరావు, ముప్వల వెంకట రమణారావు,డీవీ సురేష్,శివాంజనేయప్రసాద్,ప్రసాద్,శ్రీనివాసరావు,లక్ష్మీ, హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ హరిబాబు, మంజుల, నర్సులు, గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

## జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శిని కలిసిన ప్రకాశం జిల్లా నేతలు



**చీరాల, జులై 26, ప్రభాతవార్త**

ప్రకాశం జిల్లా జనసేన పార్టీ నేతలు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఎస్సీ(మాల) కార్పొరేషన్ చైర్మన్ పెదపూడి విజయ్‌కుమార్‌ను శుక్రవారం వారి కార్యాలయంలో కలిశారు. ఈ సమావేశంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి గూడూరి శివరాం ప్రసాద్, వేటపాలెం మండల అధ్యక్షుడు ఉగ్గిరాల మార్కండేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చీరాల నియోజకవర్గంలోని పార్టీ కార్యకలాపాలు, బలోపేతం అంశాలపై విశ్లేషణాత్మకంగా చర్చ జరిగింది. వేటపాలెం, చీరాల మండలాల్లోని 24 పంచాయతీలు, చీరాల మున్సిపాలిటీలోని 33 వార్డుల్లో పార్టీ కార్యకర్తలను సమీకరిస్తూ జనసేన ఆలోచనలు ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కార్యచరణ రూపొందించామని నేతలు వెల్లడించారు. ఈ ప్రణాళికలకు రాష్ట్ర స్థాయిలో సహకారం అందించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ అంశంపై విజయ్ కుమార్ సానుకూలంగా స్పందిస్తూ పార్టీ బలోపేతానికి అవసరమైన అన్ని విధాలా సహకారం అందిస్తానని జనసేన బలోపేతం దిశగా అడుగులు వేయాలని పార్టీ అభివృద్ధికి తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు.

## సైకం శివారెడ్డి వివాహ మహోత్సవంలో పాల్గొన్న

### వైయస్సార్‌సీపీ ఇన్‌ఛార్జీ దద్దాల నారాయణ యాదవ్

**కనిగిరి, జులై 26, ప్రభాతవార్త**

కనిగిరి మండలం పేరంగుడి కొత్తపల్లి గ్రామంలో శనివారం జరిగిన సైకం పెద్దకాశిరెడ్డి- విజయమ్మల కుమారుడు శివారెడ్డి వివాహ వేడుకలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కనిగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ డాక్టర్ దద్దాల నారాయణయాదవ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా పలువురు ప్రాంతీయ ప్రముఖులు, నాయకులు పాల్గొన్నారు.వీరిలో మడతల కస్తూరిరెడ్డి, సూరసాని మోహన్‌రెడ్డి, గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి,డాక్టర్ ఆవుల కృష్ణారెడ్డి, సర్పంచ్ ఇండ్ల రాయుడు, కటికల వెంకటరత్నం, సైకం ఏడుకొండలురెడ్డి, చిన్నకాశిరెడ్డి,ఆవులకాశిరెడ్డి, వీరంరెడ్డి లక్ష్మీరెడ్డి, ఇండ్ల ఓంకారం, చెన్నుబోయిన గంగయ్య, వీరంరెడ్డి భాస్కర్‌రెడ్డి, ఆవుల రమణారెడ్డి, పెద్ద వెంకటరెడ్డి తదితరులు ఉన్నారు.

## మోడల్ స్కూల్‌లో ఘనంగా కార్గిల్ విజయ్ దినోత్సవం



**కనిగిరి, జులై 26, ప్రభాతవార్త**

కనిగిరి మోడల్ స్కూల్‌లో శుక్రవారం కార్గిల్ విజయ్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.1999లో కార్గిల్ యుద్ధం లో భారత సైన్యం చూపిన అపారవీరత్వం, త్యాగాలను స్మరించేందుకు ప్రతి సంవత్సరం జులై 26న జరుపుకునే ఈ దినోత్సవం సందర్భంగా స్కూల్‌లో ప్రత్యేకకార్యక్రమాలు చేపట్టారు. స్కూల్ ప్రాంగణంలో జాతీయ జెండా ఆవిష్కరణ చేసి జెండాకు సెల్యూట్ చేశారు. అనంతరం విద్యార్థులు భారత్ మాతాకి జై వందే మాతరం వంటి దేశ భక్తి నినాదాలతో ఆవరణాన్ని మార్మోగించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు కార్గిల్ యుద్ధ నేపథ్యం, దాని ప్రాముఖ్యతపై ఉపన్యాసాలు నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మావతి మాట్లాడుతూ కార్గిల్ యుద్ధంలో భారత సైనికులు చూపిన వీరత్వం భారత చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తుంది. దేశభక్తి త్యాగం వంటి విలువలను విద్యార్థులు తెలుసుకోవాలని అన్నారు. వీర సైనికుల త్యాగాలను గుర్తు చేస్తూ వారి కుటుంబాల పట్ల రుణపడి ఉంటామని పేర్కొన్నారు. కార్యక్రమాన్ని జాతీయ గీతంతో ముగించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమణయ్య హరికృష్ణ,సతీష్,కిషోర్,రఫీ,స్రవంతి,జ్యోతి, మధుమతి, రవి,పాల్, రత్నరాజు, జిలానీ, రుక్సాన, రమేష్ జాన్, సురేష్, రాజకుమారితో పాటు నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## కనిగిరిలో శాశ్వత ఆధార్ కేంద్రం ప్రారంభం



**కనిగిరి, జులై 26, ప్రభాతవార్త**

పట్టణ ప్రజల అవసరాలను పరిగణలోకి తీసుకొని కనిగిరి పట్టణంలో శాశ్వత ఆధార్ నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. శనివారం కనిగిరి పురపాలక సంఘం పరిధిలో 10వ సచివాలయం(కాశిరెడ్డి బజార్)లో ఈ కేంద్రాన్ని మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, మున్సిపల్ కమీషనర్ పి.కృష్ణమోహన్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ పట్టణ ప్రజలకు ఆధార్ సేవలు త్వరితగతిన అందించాలన్న లక్ష్యంతో శాశ్వత ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ప్రజలు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మున్సిపల్ కమీషనర్ పి.కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ పట్టణంలోని ప్రజలు ఆధార్ సేవల కోసం విపరీతంగా ప్రయాణాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. అందుకే మరో ఆధార్ కేంద్రాన్ని మంజూరు చేయడం జరిగింది. సచివాలయం సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్‌లు పులి శాంతి, మాణిక్యరరావు, కౌన్సిలర్లు దేవకి రాజీవ్, పులి శ్రీను, విజయలక్ష్మి, తెలుగుదేశం పార్టీ నాయకులు తమ్మినేని శ్రీనివాసరెడ్డి, షేక్ ఫిరోజ్, ఐవీ నారాయణ, యడవల్లి మనోజ్ కుమార్‌రెడ్డి, తదితర ప్రజా ప్రతినిధులు, అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## శాస్త్రీయ ఆలోచనలతో సమాజాభివృద్ధి సాధ్యం

### - జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు పి స్వరూపరెడ్డి



**గిద్దలూరు, జూలై 26, ప్రభాతవార్త**

శాస్త్రీయ ఆలోచనలతోనే సమాజం అభివృద్ధి సాధిస్తుందని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు పి స్వరూపరెడ్డి అన్నారు. పట్టణంలోని స్థానిక రాజు పారామెడికల్ కళాశాల ఆవరణంలో శనివారం నిర్వహించిన జనవిజ్ఞాన వేదిక మహాసభల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా జేవివి రాష్ట్ర నాయకులు పి.స్వరూపరెడ్డి మాట్లాడుతూ సమాజాభివృద్ధి కోసం జనవిజ్ఞాన వేధిక గత 37సంవత్సరాలుగా కృషిచేస్తుందని అన్నారు. అనంతరం జనవిజ్ఞాన వేదిక విడుదల చేసిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక నాయకులు డిజి బ్రహ్మానందరెడ్డి, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, రాజు పారామెడికల్ కళాశాల అధినేత రాజు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అధికారుల సమీక్షా సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే ముత్తుముల



**గిద్దలూరు, జూలై 26, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రైవేట్ ప్రజా భాగస్వామ్యంలో (పి4)లో భాగంగా మార్కాపురం నియోజకవర్గంలోని సౌజన్య కన్వెన్షన్ హాలులో శనివారం ఏర్పాటు చేసిన అధికారుల సమీక్షా సమావేశంలో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే అశోక్ రెడ్డితోపాటు జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, జిల్లా ఇన్చార్జి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామి, ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి,మార్కాపురం,ఒంగోలు, సంతనూతలపాడు, కనిగిరి శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి, దామచర్ల జనార్ధన్, విజయ్ కుమార్, ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, టూరిజం చైర్మన్ నూకసాని బాలాజీ, దర్శి తెలుగుదేశంపార్టీ ఇన్చార్జి గొట్టిపాటి లక్ష్మీ, యర్రగొండపాలెం టిడిపి అధ్యక్షులు గూడూరి ఎరిక్షన్ బాబు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ, ప్రైవేటు, ప్రజా భాగస్వామ్యంలో జిల్లా అధికారుల సమీక్షా సమావేశంలో పాల్గొన్న గొట్టిపాటి లక్ష్మీ



**దర్శి, జులై 26, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ,ప్రైవేటు,ప్రజా భాగస్వామ్యంలో(పీ4) భాగంగా మార్కాపురం నియోజకవర్గంలో సౌజన్య కన్వెన్షన్ హాల్లో ఏర్పాటు చేసిన జిల్లా అధికారుల సమీక్ష సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, జిల్లా ఇన్‌ఛార్జీ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి గొట్టిపాటి లక్ష్మీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు విషయాలపై ప్రసంగించారు.

## రికార్డులను పరిశీలించిన సీఐ రామారావు




**ముండ్లమూరు, జులై 26, ప్రభాతవార్త**

ముండ్లమూరు పోలీసు స్టేషన్‌ను శనివారం తనిఖీ చేసిన దర్శి సీఐ రామారావు. ఈ సందర్భంగా స్టేషన్లో ఉన్న పలు రికార్డులను తనిఖీ చేశారు. అదే విధంగా పోలీసు స్టేషన్ ఆవరణను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కుమలాకర్, ఏఎస్సై హనుమంతరావు, హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మండల సోషల్ మీడియా విభాగం నాయకులు వంశీ పుట్టిన రోజు వేడుకలు



**నాగులుప్పలపాడు, జులై 26, ప్రభాతవార్త**

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాగులుప్పలపాడు మండల సోషల్ మీడియా విభాగం నాయకులు కనుమూరి వంశీ పుట్టిన రోజు వేడుకలు శనివారం జరిగాయి. ఈ సందర్భంగా ఎంపీపీ దంపతులు అంజమ్మ కృష్ణారెడ్డి సమక్షంలో కేక్ కట్ చేసి పెద్దల ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

## ఎంపీడీఓగా తేళ్ళ రవికుమార్ బాధ్యతలు స్వీకరణ



**నాగులుప్పలపాడు, జులై 26, ప్రభాతవార్త**

నాగులుప్పలపాడు మండల ఎంపీడీఓగా తేళ్ళ రవికుమార్ శనివారం నూతన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని పలు సమస్యలపై వచ్చిన ప్రజల సమస్యలను వెనువెంటనే పరిష్కరిస్తానని తెలిపారు.

## టంగుటూరు మండల వైఎస్సార్‌సీపీ ఎస్సీసెల్ అధ్యక్షుడిగా సనగర కోటి



**టంగుటూరు టౌన్, జులై 26, ప్రభాతవార్త**

టంగుటూరు మండల వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా సనగర కోటి నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం పార్టీ కార్యాలయం నుండి ఉత్తర్వులు అందాయి. ఈ సందర్భంగా కోటి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా నియమించిన మాజీమంత్రి, పీఏసీ సభ్యులు డాక్టర్ ఆదిమూలపు సురేష్, సహకరించిన మండల అధ్యక్షులు చింతలపల్లి హరిబాబు, వల్లూరు మాజీ సర్పంచ్ కుందం హనుమారెడ్డి, కొండపి నియోజకవర్గ వైసీపీ నాయకులు, కార్యకర్తలు ధన్యవాదాలు తెలియజేశారు.

## నేడు మెగా జాబ్ మేళాను నిరుద్యోగులు సద్వినియోగపరుచుకోవాలి



**సంతనూతలపాడు, జులై 26, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ, జిల్లా ఉపాధి కార్యాలయ సంయుక్త ఆధ్వ్యంలో మద్దిపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈనెల 27వ తేదీ ఉదయం 10గంటలకు జరిగే మెగా జాబ్ మేళాను నిరుద్యోగయువతి యువకులు సద్వినియోగం చేసుకోవాలని సంతనూతలపాడు శాసనసభ్యులు బీఎన్ విజయ్‌కుమార్ కోరారు. పదికి పైగా బహుళ జాతీయ కంపెనీలు ఈ మెగా జాబ్ మేళాలో పాల్గొననున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. సంతనూతలపాడు నియోజకవర్గం జిల్లాలో 18 నుండి 30 సంవత్సరాలు మధ్య గల పదవ తరగతి, పీజీ వరకు చదువుకుని ఖాళీగా ఉన్న నిరుద్యోగ యువతీ, యువకులు దీనిని సద్వినియోగపరుచుకోవాలని కోరారు.

## ప్రతి ఒక్కరు టొబాకో రహిత సమాజం కొరకు పాటుపడాలి - తహశీల్దార్ ఆంజనేయ రెడ్డి




**గిద్దలూరు, జూలై 26, ప్రభాతవార్త**

ప్రతి ఒక్కరు టొబాకో రహిత సమాజం కొరకు పాటుపడాలని గిద్దలూరు తహశిల్దార్ ఆంజనేయరెడ్డి అన్నారు. గిద్దలూరు పట్టణంలోని తహశిల్దార్ కార్యాలయం ఆవరణలో గిద్దలూరు జిల్లాపరిషత్ బాలికోన్నత పాఠశాల ఆధ్వర్యంలో విద్యార్థులు శనివారం ఫ్రీ టొబాకో జోన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహశిల్దార్ కార్యాలయం ఆవరణలో విద్యార్థులు వివిధ రకాల రంగులతో ఫ్రీ టొబాకో జోన్ ముగ్గులు వేశారు. ఈ కార్యక్రమానికి తహశిల్దార్ ఆంజనేయరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రతిఒక్కరు ఆరోగ్యకరమైన వాతావరణం కోసం పొగాకు ఉత్పత్తులను తగ్గించాలని, అనేక ప్రమాదాలు జరుగుతాయని, పొగాకు వాడటం వలన అనారోగ్య సమస్యల బారీన పడి క్యాన్సర్ వంటి రోగాల వలన మరణాలు సైతం సంభవిస్తాయని అన్నారు.పొగాకు వాడడం వలన మన పక్కవారు రోగాల బారీన పడే అవకాశం ఉందని కావున ప్రతిఒక్కరు పొగాకు రహిత సమాజం కోసం పాటుపడాలని విద్యార్థులు చేపట్టిన కార్యక్రమం ఎంతో అభినందనీయమని ఆయనతెలిపారు.ఈ కార్యక్రమంలోపాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎంఈఓ 2 నాగభూషణ్‌రెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## చారిత్రాత్మకం స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ

### - జనసంద్రమైన పెద్దదోర్నాల





**పెద్దదోర్నాల, జులై 26, ప్రభాతవార్త**

స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ పెద్దదోర్నాల్లో చారిత్రాత్మకంగా నిలిచింది. వేలాది మంది టీడీపీ కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పెద్దదోర్నాల జనసంద్రంతో దద్దరిల్లింది. పసుపు జెండాలు, ఫ్లెక్సీలతో పసుపుమయమైంది. యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జీ గూడూరి ఎరిక్షన్‌బాబు సారథ్యంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో దిగువ శ్రీశైలంగా పేరొందిన పెద్దదోర్నాలలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం శనివారం కన్నుల పండుగగా సాగింది. గిరిజనులు డప్పు నృత్యాలతో,కళాకారుల డప్పు దరువులతో యువత కేరింతలతో దోర్నాల మార్మోగింది.చంద్రబాబు జిందాబాద్, లోకేష్‌బాబు జిందాబాద్ గూడూరు ఎరిక్షన్‌బాబు జిందాబాద్ అంటూ చేసిన నినాదాలు మిన్నంటాయి. యువకులు తొక్కిన చిందులు, డాన్సులు పలువురిని ఆకర్షించాయి. అతిథులకు పూలజల్లులతో ఘన స్వాగతం పలికారు.రాష్ట్ర దేవాదాయ ధర్మదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి,సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి,విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాస్‌రెడ్డి,ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన్‌రావు, కందుల నారాయణరెడ్డి, డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డి, బీఎన్ విజయ్‌కుమార్, దర్శి టీడీపీ ఇన్‌ఛార్జీ గొట్టిపాటి లక్ష్మీ, రాష్ట్ర మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, అగ్రికల్చర్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి,యర్రగొండపాలెం పరిశీలకులు నాదెండ్ల బ్రహ్మంచౌదరి, పలువురు నాయకులు, కార్యకర్తలు,అభిమానులు ఆనంద కేరింతల మధ్య మహానుభావుడు, పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు సేవలు స్మరించుకుంటూ ఆయన జ్ఞాపకార్థంగా ఏర్పాటు చేసిన విగ్రహాన్ని ఘనంగా ఆవిష్కరించారు.వేలాది మంది తరలిరావడంతో విగ్రహావిష్కరణ కార్యక్రమం విజయవంతమైంది.నాయకులు, కార్యకర్తలు ఎన్టీఆర్ విగ్రహం గురించి తెలుపుతూ ఈ విగ్రహం తరతరాలకు ఆయన గొప్పతనాన్ని గుర్తు చేస్తుందని ఆనందం వ్యక్తం చేశారు. మొత్తంగా ఈ కార్యక్రమం పెద్దదోర్నాల పట్టణాన్ని సంబరాల్లో ముంచెత్తి ఒక జ్ఞాపకాల పర్వదినంగా మలిచింది. వేలాదిగా హాజరైన ఈ జనసంద్రం యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జీ గూడూరి ఎరిక్షన్‌బాబు పనితీరుకు నిదర్శనమని మంత్రులు,ఎమ్మెల్యేలు ప్రశంసించారు. గూడూరి ఎరిక్షన్‌బాబును వచ్చే ఎన్నికల్లో గెలిపించుకోవడం మన బాధ్యత అంటూ తాము గూడూరి ఎరిక్షన్‌బాబుకు అండగా ఉంటామని, మీ ఆశీస్సులు కూడా అందజేయాలని పలువురు మంత్రులు భరోసా ఇచ్చారు.

